


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 183 | గురువారం 09- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన..



## ఆళ్లగడ్డలో రాజకీయ ఉద్రిక్తత

టిడిపి, వైకాపా నేతల పరస్పర సవాళ్లు

అవినీతి నిరూపించాలటూ అహోబిలం

చేరుకున్న అఖిలప్రియ 2లో

ఇరువర్గాలను అదుపు చేసిన పోలీసులు



## గల్లంతయిన మత్స్యకార కుటుంబాలకు భరోసా

పదిలక్షల చొప్పన పరిహారం అందించిన మంత్రి కొల్లు

గల్లంతయిన వారి జాడ తెలియక కుటుంబాల్లో విషాదం

విశాఖ సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చింది. బుధవారం మృతుల కుటుంబాలకు మంత్రి కొల్లు రవీంద్ర చెక్కులను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఐదు లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షలను అందజేశారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం



2లో

# ఏపీకి కొరియా పెట్టుబడులే లక్ష్యం..

## బుసాన్‌లో మంత్రి లోకేశ్ కీలక భేటీలు



దక్షిణ కొరియాలోని బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

కొరియా సంస్థలకు, ఏపీ ప్రభుత్వానికి మధ్య ఇది అనుసంధానకర్తగా పనిచేస్తుంది

భారీ ఆర్థిక సేవల సంస్థ బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్‌తో లోకేశ్ కీలక సమావేశం

అమరావతిలో తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని బీఎన్‌కే గ్రూప్‌ను కోరిన మంత్రి

ఏపీలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి 2లో

## జూనియర్ గబ్బర్‌సింగ్ కన్నుమూత

అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ చిన్నారి నిరంజన్ మృతి

గత నెలలోనే హనుమకొండకు వెళ్లి నిరంజన్‌ను పరామర్శించిన పవన్

చిన్నారి మనల్ని విడిచి వెళ్లడం జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన



2లో

జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీరాభిమాని, తెలంగాణలోని హనుమకొండకు చెందిన పొనుగంటి నిరంజన్ (17) అరుదైన జన్యుపరమైన వ్యాధితో పోరాడుతూ నిన్న రాత్రి కన్నుమూశాడు. ఈ వార్త తెలియగానే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోషల్ మీడియా వేదికగా నిరంజన్‌ను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగాన్ని ఆయన వ్యక్తం చేశారు. "నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. కొద్దిరోజుల క్రితమే హనుమకొండలో వాళ్ల ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా నా కళ్లముందే కదలాడుతున్నాయి. అంతటి భయంకరమైన అనారోగ్యంతో పోరాడుతూ కూడా నన్ను చూడగానే

## ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో బుధవారం సమీక్ష



సంక్షేమ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం

2లో

## వైఎస్సార్ కు మరణం లేదు

తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన షర్మిల

వైఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు అందాయని ప్రశంస

ఆయన మరణం తట్టుకోలేక 700 మంది ఆయనతో పాటే వెళ్లిపోయారని వ్యాఖ్య

వివరాలు2లో



## ఏపీ విద్యార్థులకు శుభవార్త..
## డైట్ ఛార్జీలు 10% పెంపు

హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు

రూ.100 కోట్లతో హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులు 2లో

ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు, మెరుగైన వసతులకు సీఎం ఆదేశం

ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సూచన

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని కంపెనీలకు సీఎం ఆదేశం

కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని సూచన



ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి అందించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ పెంపును వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలన్న ఆర్థిక శాఖ సూచనను సీఎం తిరస్కరించారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే పెంపు అమల్లోకి రావాలని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని, అందుకే వారికి అన్ని విధాలా మెరుగైన అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ శాఖల సమీక్షలో ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. 2లో

## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు

వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం

మండిపడ్డ మంత్రులు ఆనం, సత్యకుమార్ యాదవ్



భారతీయులు, హిందువుల మనోభవాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని జగన్ సమర్థించడం, చిచ్చు పెట్టేలా చేయడం దారుణమని ఎపి మంత్రులు తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ఇలాంటి నీచానికి దిగజారుతారా అని ప్రశ్నించారు. 2లో



## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

శిథిలాల కింద కొందరు చిక్కుకొని ఉంటారని భావిస్తున్న అధికారులు

సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక, పోలీసు బృందాలు 2లో

ప్రమాద సమయంలో భవనంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్

## రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్



పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్

కేర్‌వెల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు

పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని

లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు వివరాలు2లో

# ఏపీకి కొరియా పెట్టుబడులే లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు బుసాన్ నగరంలో కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వానికి, కొరియా కంపెనీలకు మధ్య వారధిగా నిలిచేందుకు ఏపీఈడీబీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అపెక్స్-కొరియా' సహాయ కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై అక్కడి ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో సమావేశమయ్యారు. అమరావతిలో బ్రాంచ్ పెట్టండి: బీఎన్‌కేకు లోకేశ్ పిలుపు బుసాన్‌లో బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బీఎన్‌కే క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్‌తో పాటు పలువురు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న అమరావతిలో బీఎన్‌కే ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్రంలోని స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అండగా నిలిచేందుకు బీఎన్‌కే వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఏపీలోని ఆర్టీఐహెచ్‌లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం వంటి రంగాల్లోని తమ క్లయింట్‌లను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై బీఎన్‌కే ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తమ గ్రూప్‌లో మూడు బ్యాంకులు, సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలు ఉన్నాయని, తమకు కొరియాలో 398, విదేశాల్లో 75 శాఖలు ఉన్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీఎన్‌కే ఫైనాన్షియల్ గ్రూప్ ఆస్తుల విలువ సుమారు 101.9 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 9.64 లక్షల కోట్లు) ఉండటం గమనార్హం.

**కొరియా సంస్థలకు 'అపెక్స్' అండ** అంతకుముందు మంత్రి లోకేశ్ బుసాన్‌లో 'అపెక్స్-కొరియా' (ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్-కొరియా) పేరుతో ఏర్పాటు చేసిన పెట్టుబడిదారుల సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునే కొరియా సంస్థలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని లోకేశ్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న కొరియా కంపెనీలకు కూడా ఈ కేంద్రం అవసరమైన సేవలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఏపీఈడీబీ సీఈవో సగిలి షన్మోహన్, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్ పాల్గొన్నారు.

## ఏపీ విద్యార్థులకు శుభవార్త..
## డైట్ ఛార్జీలు 10% పెంపు

హాస్టళ్ల స్థానంలో మరిన్ని గురుకులాలు నిర్మించాలని, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల మరమ్మత్తులకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టు కింద ప్రత్యేక కోచింగ్ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. పొగాకు కొనుగోళ్లపై కూడా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కిలోకు రూ.200 కనీస మద్దతు ధరకు తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని కంపెనీలను ఆదేశించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోళ్లు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరించారు. టొబాకో బోర్డు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అయితే అవసరానికి మించి పొగాకు సాగు కావడం, ఎగుమతులు తగ్గడం వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని అధికారులు, కంపెనీల ప్రతినిధులు సీఎంకు వివరించారు.

## వైఎస్సార్ కు మరణం లేదు

తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'వైఎస్సార్ లెజెండరీ లీడర్. ఆయనకు మరణం లేదు' అని షర్మిల అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కేవలం 5 ఏళ్లు మాత్రమే పని చేసినా... ఆయన చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి గడపకు అందాయని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాలను వైఎస్సార్ మనసు పెట్టి అమలు చేశారని తెలిపారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక ఆ సమయంలో 700 మంది ఆయన వెంటే వెళ్లిపోయారని అన్నారు.

## మమతా బెనర్జీ పార్టీకి
## ఈడీ షాక్

పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్ల సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

దేశ రాజధాని ఢిల్లీని కుండపోత వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ధాటికి వాయువ్య ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఒక నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాద సమయంలో శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.రోహిణి సెక్టార్-16లోని ఒక ఎంసీడీ పాఠశాల సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఉదంతం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ అగ్నిమాపక శాఖకు చెందిన నాలుగు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కూలిపోయిన భవనం అత్యంత పురాతనమైనదని, ప్రమాద జరిగిన సమయంలో అక్కడ కొన్ని నిర్మాణ పనులు కూడా జరుగుతున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. భారీ వర్షం కారణంగానే ఈ భవనం కూలిపోయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు, పౌర సరఫరాల అధికారులు కూడా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. శిథిలాలను తొలగిస్తూ, లోపల ఎవరైనా చిక్కుకున్నారేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి సంఖ్య గానీ, మృతులు లేదా గాయపడిన వారి వివరాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా వెల్లడి కాలేదు.

## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

త0తతతఇలాంటి వారిని గొడ్డలి పార్టీ సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తూ పీఠాధిపతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకున్నారా? అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు. రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను, మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. రాజకీయంగా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చట్ట పరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని.. స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు.. ఎక్కడ పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## అహోబిలంలో ఎమ్మెల్యే
## మీడియాతో మాట్లాడుతూ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని పడకండ్ల దుర్గమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను బుధవారం సాయంత్రం పోలీసులు అడ్డుకున్నారు. అహోబిలంలో మాజీ ఎమ్మెల్యే గంగుల ను డిబేట్ కు ఆహ్వానించిన విషయం తెలిసినదే. కాగా గంగుల నివాసం వద్దకు వెళ్ళి బహిరంగ చర్చకు బయలుదేరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను శాంతిభద్రతల దృష్ట్యా పోలీసుల అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఆళ్లగడ్డలో మరో మారు ఉద్రిక్తత చోటుచేసుకుంది



## దేవాదాయ శాఖపై నేనెందుకు సమీక్షిస్తా

తాను ఎక్కడా దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షలు చేయడం కానీ, మంత్రి కొండా సురేఖ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కానీ చేయలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. జిల్లా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఏఐసీసీకి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. 'నేను ఏ తప్పు చేయలేదు.. వివరణ ఎందుకు ఇస్తా' అని అన్నారు.

ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశానని చెప్పారు. అధికారులతో ఎలాంటి సమీక్ష నిర్వహించలేదని, సమస్యలు మాత్రమే విన్నవించినట్లు వివరించారు.

## ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.500 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

## ఆళ్లగడ్డలో రాజకీయ ఉద్రిక్తత

నంద్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఆళ్లగడ్డలో తెదేపా, వైకాపా నేతల సవాళ్లతో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. అహోబిలం క్షేత్రంలో తలనీలాల అంశంపై తెదేపా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , వైకాపా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అహోబిలం మఠంలో భూమా అఖిలప్రియ అక్రమాలకు పాల్పడుతున్నారని బ్రిజేంద్రరెడ్డి ఆరోపించారు. దీనిపై భూమా అఖిలప్రియ స్పందిస్తూ.. తాను ఎలాంటి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. అహోబిలం మఠంలో ఉంటానని.. అక్కడికి వచ్చి తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బ్రిజేంద్రరెడ్డికి అఖిలప్రియ సవాల్ విసిరారు. లేనిపక్షంలో బ్రిజేంద్రరెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పినట్లుగానే ఎమ్మెల్యే అహోబిలం చేరుకున్నారు. మరోవైపు ఆళ్లగడ్డ నుంచి బ్రిజేంద్రరెడ్డి అహోబిలం వెళ్లేందుకు బయల్దేరగా ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో అహోబిలం నుంచి ఆళ్లగడ్డకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బయలుదేరడంతో స్థానికంగా హైటెన్షన్ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని చేసిన వ్యాఖ్యలు, ఆరోపణల నేపథ్యంలో ఆయన నివాసానికి నేరుగా వెళ్లనున్నట్లు సమాచారం వెలువడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాను చేసిన ఆరోపణలను నిరూపించేందుకు గంగుల నాని అహోబిలానికి వెళ్లలేదనే చర్చ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే అఖిలప్రియ ఆళ్లగడ్డకు బయలుదేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలతో రెండు వర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. గంగుల నాని ఇంటి వద్దకు చేరుకునే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. గంగుల నాని నివాసం పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డకు వస్తున్నారనే సమాచారం రావడంతో ఆమె అనుచరులు, గంగుల నాని వర్గీయులు అప్రమత్తమయ్యారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ రాజకీయ పరిణామాలపై స్థానిక ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. అఖిలప్రియ, గంగుల నాని మధ్య నెలకొన్న ఈ తాజా పరిణామాలు నంద్యాల జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోలీసులు చెబుతున్నప్పటికీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు కొనసాగుతున్నాయి. అఖిలప్రియ తదుపరి చర్యలు, గంగుల నాని స్పందనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## గల్లంతయిన మత్స్యకార కుటుంబాలకు భరోసా

అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.10 లక్షలు మత్స్యకారుల కుటుంబాలకు అందించి నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కూడా మత్స్యకారులకు ఇవ్వాల్సిన 63 క్లెయిమ్స్ పెండింగ్‌లో పెట్టారన్నారు. రూ.3.15 కోట్లను కూడా ఈరోజు క్లియర్ చేశామన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. గల్లంతైన మత్స్యకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్‌లతో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతుందని మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు. మరోవైపు మంత్రి రాకను మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నిరసించాయి. తమవారిని రక్షించకుండా ఎందుకు వచ్చారని నిలదీశారు. ఇకపోతే సముద్ర జలాల్లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు చెందిన మహిళలను ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు. చేపలరేవులోని బోటు ఆపరేటర్ల సంఘం కార్యాలయంలో తమ వారి రాక కోసం ఆత్రుతగా ఎదురుచూస్తూనే ఉన్నారు. బోటు యజమాని కారి చిన్న సురక్షితంగా బయటకు వచ్చి తన కళ్ల ఎదుటే సహచరులు మునిగిపోయారని చెప్పడంతో వారిలో ఆందోళన మరింత తీవ్రమైంది. ఇంటి పెద్దల జాడ తెలియకపోవడంతో పిల్లలతో కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలంటూ హృదయవిదారకంగా రోదిస్తున్నారు. కొందరు కడసారి చూపులకు నోచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ వచ్చిన సమయంలో ఒక్కో కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని.. ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని.. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని వారంతా కోరారు. చేపల రేవుకు పది నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదంలో చిక్కుకున్న సమాచారాన్ని వారి కుటుంబసభ్యులు ఈ నెల 4న సాయంత్రం 4 గంటల సమయంలో మత్స్యకార సంఘాల నేతలకు తెలియజేసినప్పటికీ ఆ విషయం మత్స్య శాఖ అధికారుల దృష్టికి రాత్రి 10.10 గంటల వరకు వెళ్లలేదు. ఈలోపు నష్టం జరిగిపోయింది. మత్స్యకారులు సమాచారమివ్వగానే అధికారులకు తెలియజేసి ఉంటే సెర్చింగ్ ఆపరేషన్ అదే రోజు సాయంత్రం ప్రారంభమయ్యేది. రాత్రి 9 గంటల వరకు బోల్తా పడిన బోటుపై సాయం కోసం మత్స్యకారులు ఎదురుచూశారు. పడవ మునిగిపోతుండటంతో సముద్ర జలాల్లో ఈత కొడుతూ ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నం చేశారు. తమకు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి వస్తున్నామని సమాచారం వచ్చిందని.. 4 గంటల సమయంలో ప్రమాదంలో చిక్కుకున్నారని భావించి మత్స్యకార సంఘాల నాయకులకు తెలియజేసినట్లు మత్స్యకార మహిళలు చెప్పిన విషయాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మత్స్య శాఖ డీడీకి విషయం తెలియగానే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో కోస్టుగార్డును అప్రమత్తం చేశారు. నౌకలు కాకినాడలో ఉండటంతో ఆదివారం ఉదయం నుంచి గాలింపు చర్యలు మొదలయ్యాయి. మత్స్యకారులు సమాచారం ఇచ్చిన వెంటనే అధికారులకు తెలియజేస్తే మెరుగైన ఫలితాలు ఉండేవని.. సమాచార లోపంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## జూనియర్ గబ్బర్‌సింగ్ కన్నుమూత

ఆ చిన్నారి ముఖంలో విరిసిన చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకం. శరీరం వ్యాధితో క్షీణిస్తున్నా... మనసు నిండా కొండంత ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయి. అంతటి ధైర్యశాలి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం జీర్ణించుకోలేకపోతున్నా. ఆ చిన్నారి చూపిన ప్రేమ నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది" అంటూ పవన్ భావోద్వేగానికి గురయ్యారు. గత నెలలోనే నిరంజన్ అనారోగ్యం గురించి తెలుసుకున్న పవన్ కల్యాణ్ స్వయంగా హనుమకొండ వెళ్లి అతడిని పరామర్శించారు. ఆ సమయంలో నిరంజన్‌ను గుండెలకు హత్తుకుని, తిరుమల ప్రసాదం ఇచ్చి, సెల్ఫీ కూడా దిగారు. తనకు ఒక కుక్కపిల్ల కావాలని అడగ్గానే... ఆ రోజే కుక్కపిల్లను పంపించారు. అంతేకాదు, "నేను 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్.. ఇద్దరం కలిసి సినిమా చూద్దాం" అని పవన్ మాట ఇచ్చారు. కానీ, ఈ లోపే చిన్నారి అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఫ్యాన్స్ ఆవేదనకు గురవుతున్నారు. మరోవైపు, బాలీవుడ్ రియల్ హీరో సోనూ సూద్ సైతం నిరంజన్ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి పరామర్శించారు. ఆ కుటుంబానికి తానున్నానంటూ కొండంత ధైర్యాన్ని అందించారు.

## నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి జెపి నడ్డా

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు.

# పుసులూరు, రేమడూరు గ్రామాల్లో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోల విస్తృత పర్యటన






## పలు అభివృద్ధి పనుల పరిశీలన.. ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ

**నంది పత్రిక కల్లూరు** మండల పరిధిలోని పుసులూరు మరియు రేమడూరు గ్రామాలలో బుధవారం (లేదా నిన్న) మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి.ఎన్.ఎస్. రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నగేష్ సంయుక్తంగా విస్తృత పర్యటన చేపట్టారు. గ్రామాల్లో సాగుతున్న పలు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామాల్లో 'స్వచ్ఛ రథం', 'స్వచ్ఛపదం', మరియు 'ఎస్.ఐ.ఆర్' ప్రోగ్రామ్‌లకు సంబంధించిన పనుల పురోగతిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే తడి, పొడి చెత్త నిర్వహణకు సంబంధించిన ఎస్.డబ్ల్యూ.పి.సి (రాబ్రోజ) షెడ్ల నిర్వహణను, కాల్వల పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

**ప్రజల ప్రశ్నలు – అధికారుల సూచనలు** గ్రామ సభ తరహాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడారు. నూతన పెన్షన్ల మంజూరు ప్రక్రియ, అర్హతలకు సంబంధించిన వివరాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వారు సానుకూలంగా స్పందించి అక్కడికక్కడే అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఎంపీడీవో జి.ఎన్.ఎస్. రెడ్డి పేర్కొన్నారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి (ఈవోపీఆర్‌డీ/పీడీఓ) భాగ్యలక్ష్మి, స్వర్ణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల టౌన్ లో ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు.






## వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించిన పార్టీ నాయకులు.

**బేతంచెర్ల జులై 8 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతంచెర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి,నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయం దగ్గర నుండి పట్టణంలో గల శేషారెడ్డి హై స్కూల్ దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వైఎస్. రాజశేఖర్ రెడ్డి చేసిన ప్రజా సంక్షేమ పాలన, రైతులు,పేదలు,విద్యార్థులు, మహిళల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నాయకులు స్మరించుకున్నారు.వైఎస్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని,ప్రజా సేవే తమ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోవైసిపి మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్,మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్. లక్ష్మిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు, రాష్ట్ర, జిల్లా, గ్రామ మండల అనుబంధం విభాగం అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వైయస్సార్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.

# వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నివాళులర్పించిన కాటసాని రామభూపాల్ రెడ్డి





## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత: 29వ వార్డు శరిన్ నగర్‌లో వైభవంగా వేడుకలు

**నంది పత్రిక కల్లూరు** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 77వ జయంతి వేడుకలు కల్లూరు అర్బన్ పరిధిలోని 29వ వార్డు శరిన్ నగర్‌లో ఘనంగా జరిగాయి. కర్నూలు యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివా రెడ్డి, వైఎస్ఆర్సిపి 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో జరిపారు.

**సంక్షేమ రథసారథి వైఎస్సార్: కాటసాని**ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. "రైతు, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పాలన సాగింది. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మానవతావాది వైఎస్సార్" అని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ ఘన నివాళి కార్యక్రమంలో కల్లూరు అర్బన్ మాజీ కార్పొరేటర్లు, మండల నాయకులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా డాక్టర్‌పై దాడి.. శివసేన కార్పొరేటర్ అరెస్ట్!

మహారాష్ట్రలోని డొంబివిలి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలితో పాటు ఇతర వైద్య సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం) కార్పొరేటర్ రమేశ్ మాత్రేను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. థాణెలోని ఆయన నివాసంలోనే పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. జూలై 6వ తేదీ సాయంత్రం కళ్యాణ్–డొంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ (కేడీఎంసీ) పరిధిలోని శాస్త్రి నగర్ ఆసుపత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన ఓ శిశువుకు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో బెడ్లు అందుబాటులో లేవని, మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పొరేటర్ రమేశ్ మాత్రే, తన అనుచరులతో కలిసి వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

ఈ క్రమంలో రమేశ్ మాత్రే ఓ మహిళా వైద్యురాలిపై వెనుక నుంచి వచ్చి దాడి చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి.

# ఈర్నపాడులో పెద్దాయన వైయస్ జయంతి వేడుకలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జులై 8:** పేద రైతుల ఆరాధ్య దైవం, అందరూ పెద్దాయనగా పిలుచుకునే స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర నాయకుడు పిట్టం పెద్దరామ సుబ్బారెడ్డి, రైతు విభాగం మండల కార్యదర్శి సిద్ధం మౌలాలి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎర్రం గోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వైయస్ పాలనలో రైతుల కోసం చేసిన సంక్షేమాన్ని వారు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రైతుల కొరకు అమలు చేసిన ఉచిత కరెంటు విధానం, అన్నదాతలు ఎన్నడూ మర్చిపోలేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతు బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా ఈర్నపాడు గ్రామానికి చెందిన 5000 మంది రైతులకు నాలుగు కోట్ల రూపాయల రైతు బీమా పథకాన్ని అమలు చేయించారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా అమలు చేసిన పథకానికి సంబంధించి గ్రామంలో చాలా మంది రైతులకు పిఎం కిసాన్ ద్వారా నిధులు జమ కాలేదు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రెండుసార్లు తుఫాన్ తాకిడి కారణంగా పంటలు నీట మునిగిపోయి రైతులు నష్టాల పాలైనప్పటికీ, ప్రభుత్వం నుండి ఒక రూపాయి ఆర్థిక సాయం కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం విజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తులసి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీరాములు, పల్లె మహేందర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, పిట్టం ప్రతాపరెడ్డి, తెలుగు రామకృష్ణ, కిట్టు,విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.



# ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**జూలై 18, 19వ తేదీలలో -నంద్యాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు**

**-జూలై 11వ తేదీ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు చెస్ ఎంపిక పోటీలు**

**-రాష్ట్రస్థాయి చెస్ పోటీల కరపత్రాలు విడుదల**



**నంద్యాల ప్రతినిధి. జూలై 08 . (నంది పత్రిక ):** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈనెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్, నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రస్థాయి పోటీల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న సీనియర్ చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఏటా ఒక రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తున్నామని, నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలలో, ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలు 9010451585 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి పాల్గొన్నారు.

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల–2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల–2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ –2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# బండి ఆత్మకూరులో సర్వసభ్య సమావేశం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 8:** బండి ఆత్మకూరు మండలంలో ప్రతిరోజ2,172 మంది శ్రామికులు ఉపాధి పనులలో పాల్గొంటున్నారని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వసుధా రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉన్న పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవికా మిషన్ గా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ పథకం జూలై 1 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 100 రోజులపాటు ఉపాధి లభించేదని, ఈ పథకంలో మార్పులు చేసిన తర్వాత 125 రోజుల వరకు పెంచడం జరిగిందని అన్నారు . ఈ పథకం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఆదాయ బాధ్యతలను పెంచడంతోపాటు శాశ్వత మౌలిక వసతులను కల్పించడం అని అన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఎంపీపీ సంజీవరెడ్డి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి ఆవిష్కరించారు. తాసిల్దార్ పద్మావతమ్మ మాట్లాడుతూ, మండలంలో సర్ ప్రోగ్రాం ద్వారా ఓటరు సవరణ కార్యక్రమం 60 శాతం అన్నారు. సర్ ప్రోగ్రాం కు నాలుగు రోజుల వ్యవధి ఉన్న కారణంగా ఓటర్లందరూ జాగ్రత్త వహించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంపై బూతు లెవెల్ ఏజెంట్లు అధికార యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ వాసుదేవుడు మాట్లాడుతూ మండలంలో పక్కా గృహాల కొరకు 1092 మందితో ప్రతిపాదనలు పంపగా, వారిలో 950 మంది గృహాలు నిర్మించేందుకు అర్హత పొందారని, 141 మంది అనర్హులయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు



**నంది పత్రిక - ప్యాపిలి** ప్యాపిలి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, బోరామల్లి, భువనేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీఇంబర్స్మెంట్ వంటి పథకాలతో ఆయన పేదల పెన్నిధిగా మారారు. ఆయన ఆశయాల సాధన కోసం, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిల నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య,ప్రభాకర్ రెడ్డి బోరామల్లి,రజని, రాము, సుంకయ్య,సోమశేఖర్, పాండు,రఘు, బాలరంగయ్య, ఎర్రిస్వామి, బంగినాగరాజు,పర్వతం శ్రీనివాసరెడ్డి,మద్దిలేటి, రంగనాయకులు, జయరామయ్య, రామూర్తి, రమేష్, నేరడు చెర్ల చంద్ర, మద్దయ్య,హరి, రామానాయుడు, నాగరాజు, వెంకటేష్, నాయుడు పాల్గొన్నారు.



# టీవీ షోలో అవకాశం పేరుతో.. మహిళపై అత్యాచారం

హైదరాబాద్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. టెలివిజన్ షోలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నమ్మబలికిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని రాణిగంజ్‌లో మంగళవారం జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 43 ఏళ్ల బాధితురాలు, వరకట్న వేధింపులు మరియు కుటుంబ కలహాల కారణంగా గత రెండేళ్లుగా భర్తకు దూరంగా ఉంటూ, తన ఏడేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. తన కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్దేశంతో ఆమె హైదరాబాద్‌కు వచ్చారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉండగా ఓ వ్యక్తి ఆమెను పరిచయం చేసుకుని, టీవీ షో నిర్వాహకులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మబలికాడు. అనంతరం ఆమెను రాణిగంజ్‌లోని హైదర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక నిర్మానుష్య భవనంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో వ్యక్తి కూడా అక్కడికి చేరుకుని ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఆమె నేరుగా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితులుగా అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



# ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఓటర్లకు కర్నూలు ఈఆర్వో చల్లా ఓబులేసు విజ్ఞప్తి**

**ఈ నెల 11, 12 తేదీల్లో ఎస్ఐఆర్ ప్రత్యేక శిబిరాలు**

**ఎన్యూమరేషన్ ఫారం అందని, అందినా బీఎల్ఓకు అందించని ఓటర్లకు ప్రత్యేక అవకాశం**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11, 12 తేదీలలో (శని, ఆదివారాల్లో) నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. బుధవారం ఆయన పాత బస్టాండ్‌లోని చిదంబరావు వీధి, కురుబ గేరి తదితర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ, ప్రత్యేక శిబిరాలపై మైక్ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా, అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లకు, అలాగే ఫారం అందుకున్నప్పటికీ పూరించి బీఎల్ఓకు తిరిగి అందించని ఓటర్ల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11, 12 తేదీలలో, అనగా శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఇతర ప్రాంతంలో నివసించడం, బీఎల్ఓ ఇంటికి వచ్చిన సమయంలో అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా, ఎన్యూమరేషన్ ఫారం అందుకున్నప్పటికీ దానిని ఎలా పూరించాలో తెలియకపోవడం, లేదా పూరించినప్పటికీ ఇప్పటివరకు బీఎల్ఓకు అందించని ఓటర్లు కూడా తప్పనిసరిగా ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడైతే ఓటు వేశారో, అదే పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. అదేవిధంగా, భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ష్ట్రజూం://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ/ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో పూరించి సమర్పించవచ్చని తెలిపారు.ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగింపునకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్ఐఆర్‌పై ఓటర్లలో మరింత అవగాహన కల్పించేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఇందుకోసం నగరంలో 20 ఆటోల ద్వారా మైక్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరు ఈ ప్రక్రియను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించాలని ఈఆర్వో కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఈఆర్వో శ్రీనివాసన్, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



# చెత్తను మున్సిపల్ వాహనానికే ఇవ్వండి




**కర్నూలు నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి**

**స్వచ్ఛ నగర నిర్మాణానికి ప్రజలు తోడ్పడండి**

**పైప్‌లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలి**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఇంటి నుంచి వెలువడే తడి, పొడి వ్యర్థాలను బాధ్యతాయుతంగా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన బంగారుపేట, భాగ్యనగర్, పందిపాడు, ముజఫర్ నగర్, ఎస్టిబిసి కళాశాల ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ముజఫర్ నగర్ నందు పైప్‌లైన్ లీకేజీ సమస్యను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా, కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా టిజెఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా పిజిఆర్‌యస్ ఫిర్యాదు ప్రాంతాన్ని పరిశీలించి, అర్జీదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటి చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, కాలువల్లో లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇంటింటికి వచ్చే మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు దోమలు, ఈగలు, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ చేపడుతున్న సిబ్బందికి ప్రజలు సహకరించి వ్యర్థాలను నేరుగా వాహనాలకే అందించాలని కోరారు. స్వచ్ఛ నగర నిర్మాణం కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. నగర పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన కర్నూల్ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇంస్పెక్టర్లు అనిల్ కుమార్, ఎంజల్, లోకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఇంచార్జి మధుసూదన శర్మను ఘనముగా సన్మానం చేసి బిజెపి నాయకులు..

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని నియోజకవర్గంలోని సాదాపురం మండలానికి భారతీయ జనతా పార్టీ నూతన ఇంచార్జీగా నియామకం పొందిన వెల్లాల మధుసూధనశర్మను బిజెపి శ్రేణులు ఘనముగా సన్మానం చేసారు. తిరుమల నగర్ శ్రీనివాస కళ్యాణ మంటపములో సాదాపురం మండల బిజెపి అధ్యక్షుడు బి.ఉషారాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీలోని ప్రధాన కార్యదర్శి కోసిగయ్య తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ మరియు వివిధ మోర్చాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి సాదాపురం మండలానికి ఇంచార్జీగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు పివిన్ మాధవ్ గారికి, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ గారికి,మరీ ముఖ్యంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని అలాగే అధ్యక్షుడు ఉషారాజు ప్రధాన కార్యదర్శి కోసిగయ్య గారితో కలిసి సాదాపురం మండలములో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికోసం కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలలో లోను భారతీయ జనతా పార్టీ జెండాను రెపరెపలాడేలే నిరంతరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చెయ్యాలని అందుకు తగిన ప్రణాలికలు సిద్ధం చేసుకుంటామని మధుసూదన శర్మ తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమములో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నానని మధుసూధనశర్మ తెలిపారు.



## ఈ రాత్రికి ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన

అమెరికా మరోసారి ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత రాత్రి భారీ దాడులు నిర్వహించామని తెలిపారు. అవసరమైతే మరోసారి కూడా అదే స్థాయిలో దాడులు చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ తీరుతెన్నులు మారకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.టర్కీలోని అంకారాలో నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌పై మరోసారి సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని ప్రస్తావించారు. గత రాత్రి తీవ్ర స్థాయిలో దాడులు నిర్వహించామని, అవసరమైతే ఈ రాత్రి కూడా అదే తరహా దాడులు చేస్తామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు కొనసాగుతుండటమే దీనికి కారణమని ఆరోపించారు. ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేసిన తర్వాత కాల్పుల విరమణ కొనసాగబోదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తన దృష్టిలో చర్చలు జరపడం వృథా అని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ చర్చలు కొనసాగించేందుకు అమెరికా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అయితే వాటి ఫలితాలపై మాత్రం సందేహం వ్యక్తం చేశారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధం ముదిరుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు ఐదు శాతానికి పైగా పెరిగాయి. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి.



# ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి..





### డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి

**నందిపత్రిక –ప్యాపిలి** బిఎల్ఎ లు ప్రతి ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ స్టేట్ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్యాపిలి పట్టణంలో 'ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ పై టీడీపీ మండల విభాగం యూనిట్ ముఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్యాపిలి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియ ఎంతవరకు వచ్చింది, ఇంకా ఎంత శాతం పూర్తి కావాల్సి ఉందనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం వంటి అంశాలపై సమీక్షించారు.

“బిఎల్ఓలు, బిఎల్ఏలు ఇద్దరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి. ప్రతి ఒక్క యూనిట్ ఇన్‌చార్జ్ అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయాలి. ప్యాపిలి పట్టణంలో ఇప్పటివరకు 60 శాతం ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని మిగిలిన 40 శాతం ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన త్వరలోనే పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, కార్యకర్తలు, బాధ్యులు చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ రామ్మోహన్ మూర్తి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ సుదర్శన్, ప్రస్తుత అధ్యక్షులు మధు, నాగేంద్ర, వీరాంజనేయులుస్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఓటరు నమోదు ప్రతినిధులు పాల్గొన్నారు.





# రూ.1.87 కోట్లతో సీసీ రోడ్ల ప్రారంభం

### ప్రభుత్వ ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డి





**వెలుగోడు, జులై 8 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణ అభివృద్ధిలో మరో ముందడుగుగా రూ.1.87 కోట్లతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు నాణ్యమైన నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అనంతరం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే నూతనంగా ఏర్పాటు చేసిన ఐసీయూ వార్డును పరిశీలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, “పేద ప్రజలకు సాంకేతిక స్థాయి వైద్య సేవలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగానే నా సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాను“ అని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ కారణంగా స్థానికులు, రోగులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పోరుమామిళ్లలో వైభవంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

### ఘన నివాళులర్పించిన హ్యూమన్ రైట్స్ నేషనల్ జాయింట్ సెక్రెటరీ కవలకుంట్ల మధు బాబు

**పోరుమామిళ్ల:జులై 8(నంది పత్రిక)** తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జన్మదిన వేడుకలు (జయంతి) వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లలో బుధవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ అభిమానులు, స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ వేడుకలలో హ్యూమన్ రైట్స్ నేషనల్ జాయింట్ సెక్రెటరీ కవలకుంట్ల మధు బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కవలకుంట్ల మధు బాబు వైఎస్సార్ స్వర్ణ విగ్రహానికి పూలమాల వేసి, చేతులు జోడించి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించారు. అనంతరం ఆయన సమక్షంలో అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. నిరుపేదల పెన్నిధి వైఎస్సార్: కవలకుంట్ల మధు బాబుఈ సందర్భంగా కవలకుంట్ల మధు బాబు మీడియాతో మాట్లాడుతూ, వైఎస్సార్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, కోట్ల మంది నిరుపేదల పక్షాన నిలిచిన ఒక గొప్ప మానవతావాది అని



కొనియాడారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు నేటికీ దేశ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచాయని గుర్తుచేశారు.

**మధు బాబు తన ప్రసంగంలో ముఖ్యంగా ప్రస్తావించిన అంశాలు:** ఆరోగ్యశ్రీ ప్రదాత: పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఎందరో ప్రాణాలను కాపాడిన 'ఆరోగ్యశ్రీ' పథకం వైఎస్సార్ హృదయం నుంచి పుట్టిందేనని అన్నారు. ఉచిత విద్యుత్ – రైతు బాంధవుడు: ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతుల మేలు కోసం ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసి, వైఎస్సార్ నిజమైన రైతు పక్షపాతిగా నిలిచారని శ్లాఘించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్: పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చి, ఎన్నో కుటుంబాలలో విద్యా వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. 108 అత్యవసర సేవలు: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వర వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను ప్రవేశపెట్టి, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. నిలిచిపోయే రాజన్న పరంపరమహానేత వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా రంజక పాలన ద్వారా ప్రతి ఒక్కరి గుండెల్లో 'రాజన్న'గా చిరస్థాయిగా జీవించే ఉంటారని మధు బాబు స్పష్టం చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, పేదల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు మరియు వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిరుపేదల పెన్నిధి వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## డ్రైనేజీలు శుభ్రం చేయిస్తాం

### - ఎంపిడిఓ మేరీ

**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాలలో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తామని ఎంపీడీఓ మేరి అన్నారు. బుధవారం మండలంలోని గోకవరం గ్రామ పంచాయతీలోని మజారా గ్రామమైన ఎం.లింగాపురం గ్రామంలోని ఎస్సీకాలనీలో డ్రైనేజీ కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చేస్తామన్నారు. డ్రైనేజీలలో చెత్తా, చెదారం, వ్యర్థపదార్థాలను ప్రజలు వేయకూడదన్నారు. అలా వేయడం వల్ల నీరు బయటికి వెల్లకుండా కాల్వల్లోనే నిల్వ ఉండి దోమల వ్యాప్తి అధికమవుతుందన్నారు. గ్రామంలోని ప్రతి డ్రైనేజీని శుభ్రం చేయించి సమస్యలేకుండా చూస్తామన్నారు.



# వెంకటాపురం గ్రామంలో వైయస్సార్ 77వ జయంతి వేడుకలు.

### ఘనంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన : మాజీ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి..



**శిరివెళ్ల: –(నంది పత్రిక)** మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని వెంకటాపురం మాజీ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం వైఎస్ఆర్ అమలు చేసిన పథకాలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా అంకితమైన నాయకుడిగా ఆయన సేవలను స్మరించుకున్నామన్నారు.మహానేత వైఎస్ఆర్ ఆశయాలు సేవాస్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల్లో మరింత విస్తృతంగా చాటి చెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి మిఠాయిలు ,అల్పాహారం భుజించి ఒకరినొకరు కరచాల అందుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైఎస్సార్ పుట్టినరోజు అంటే ఆంధ్రులకు పండుగ రోజు.

### పేదోడి బతుకుల్లో వెలుగులు నింపిన వైఎస్సార్.



**నంద్యాల సిటీ బ్యూరో జులై 8 ( నంది పత్రిక )** వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు అంటే ఆంధ్రులకు పండుగరోజని,పేదోడి బతుకుల్లో వెలుగులు నింపి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వీర గంధం రత్నబాబు చౌదరి పేర్కొన్నారు.వైఎస్సార్ జన్మదినం సందర్భంగా చామ కాల్వ,సాయిబాబా నగర్ వద్ద మహానేత విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పుట్టినరోజు అంటే ఆంధ్రులకు పండుగరోజు అన్నారు.పేదోడి బతుకుల్లో వెలుగులు నింపిన మహా నేత అని కొనియాడారు.ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు కోటి మందిని బతికిస్తున్నాయని అన్నారు.వైఎస్సార్ అంటే సేవ,వైఎస్సార్ అంటే త్యాగం,వైఎస్సార్ అంటే గుండెచప్పుడు అని పేర్కొన్నారు.పుట్టినరోజు కాదు ప్రజల పండుగ అన్నారు.వైఎస్సార్ పుట్టినందుకే పేదోడికి రాజ్యం దక్కిందన్నారు.రాజకీయాల్లో లెజండ్ అంటే వైఎస్సార్ అని ప్రజల్లో భావన ఉందన్నారు.పేద ప్రజలు,విద్యార్థులు జీవితాలు బాగుపడాలని ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్,ఉచిత కరెంట్,108 అంబులెన్సుల పథకాలు ఏర్పాటుచేసి ఆయన ఇచ్చిన పథకాలు అనే కంటే ఎందరో ప్రాణాలు నిలబెట్టిన మహానేత వైయస్సార్ అన్నారు.పుట్టి గిట్టేది శరీరం ,కానీ ప్రజలకోసం బతికేవారు ఎప్పటికీ మృత్యుంజయుడే అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రవరం కస్తూరిబా విద్యార్థులకు వైద్య పరీక్షలు.





**రుద్రవరం ప్రతినిధి జులై 08 (నంది పత్రిక):** రుద్రవరంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత రెండు రోజులుగా విద్యార్థినులు గొంతు నొప్పి మరియు జలుబు వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్న సమాచారం మేరకు జిల్లా విద్యాశాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల పర్యవేక్షణలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శిశువైద్య నిపుణులు డాక్టర్ అనిత, జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రియాంక మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తో కూడిన ప్రత్యేక వైద్య బృందం పాఠశాలకు చేరుకుని, విద్యార్థినులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం, ప్రస్తుతం నెలకొన్న వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, దీనిలో భాగంగానే విద్యార్థినులు వైరల్ ఇన్ఫెక్షన్‌కు గురయ్యారని వైద్యులు స్పష్టం చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూ, విద్యార్థినులు తగినంత విశ్రాంతి తీసుకోవాలని, నిరంతరం వేడి నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. అంతేకాకుండా, గొంతు నొప్పి లక్షణాలు ఉన్న విద్యార్థినులు కొంతకాలం పాటు ప్రత్యేక గదుల్లో ఉండటం ద్వారా వ్యాధి చేస్తూ వ్యాప్తిని అరికట్టవచ్చుని వైద్యుల బృందం పాఠశాల యాజమాన్యానికి మరియు సిబ్బందికి సూచించారు.



# నంద్యాలలో ఘనంగా వైఎస్సార్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ..

# తరలివచ్చిన జనసంద్రం!





## నంద్యాలలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం రానున్నది జగనన్న పాలన, రాజన్న రాజ్యం : మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ధీమా!

## కుట్రలతో విగ్రహాలు తొలగించగలరు.. ప్రజల గుండెల్లోని రాజన్నను చెరపలేరు: శిల్పా రవి రెడ్డి !

## 2.0 మొదలైంది.. జగనన్న పాదయాత్రతో బ్లాక్ బస్టర్ హిట్ ఖాయం: శిల్పా రవి రెడ్డి.

**నంద్యాల సిటీ బ్యూరో జులై 8 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా కేంద్రం శ్రీనివాస సెంటర్ నందు నేడు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్యవిగ్రహాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆద్వర్యంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఎర్రబోతుల... మాజీ ఎమ్మెల్యేలు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నందికోట్కూర్ ఇంచార్జ్ డా. ధారా సుధీర్, ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్సీ చైర్మన్ డాక్టర్ నౌమన్, శిల్ప భువనేశ్వర్ రెడ్డి ,వైసీపీ ముఖ్యనేతలు కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ కు చేరుకోవడం జరిగింది. వైసీపీ నేతలు డా. వైఎస్సార్ కాంస్యవిగ్రహానికి గజమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా శ్రీనివాస సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం నేతలంతా కలిసి వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేత విగ్రహ ఆవిష్కరణకు అశేష జనవాహిని తరలిరావడమే వైఎస్సార్‌పై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. డాక్టర్ వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరువలేదని.. ఆయన బాటలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, సంక్షేమం అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. నంద్యాలలో ఈ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇక్కడున్న వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఇక ఇక్కడ విగ్రహం ఏర్పాటు కాదేమో అని కొందరు భావించారని.. కానీ ఫైబర్ విగ్రహం స్థానంలో మరింత పటిష్టమైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి చూపించామన్నారు. "కుట్రలు పన్ని మహానేత విగ్రహాన్ని తీసేయగలిగారేమో కానీ.. ప్రజల గుండెల్లో ఉన్న రాజన్నను ఎవ్వరూ చెరపలేరన్నారు. 2009లో మరణించిన నేతకు 2026లో కూడా ఇంతమంది అభిమానులు ఉన్నారంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థం చేసుకోవచ్చుని." అని శిల్పా రవి రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేవలం మూడు సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉందని.. ఇప్పటికే మొదటి హాఫ్ (సగం కాలం) పూర్తయిందని, రెండో హాఫ్ మొదలైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రతో పార్టీ 'బ్లాక్ బస్టర్ హిట్' కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో నంద్యాల నుంచే విజయప్రస్థానం మొదలుపెట్టి.. జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని తీరుతామని సవాల్ విసిరారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు నంద్యాల పట్టణ ప్రజలకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పరిశీలకుడు పి పి మధుసూదన్ రెడ్డి, డోన్ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ నెంబర్లు సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళ జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, స్టేట్ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ మభూన్నిసా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర రెడ్డి, ఎంపీపీలు ఆర్థర్ సైమన్, శెట్టి ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ అమృతరాజు, రసూల్ ఆజాద్, టైలర్ శివ,టి వి రమణ, కారు రవికుమార్, దేవ నగర్ భాష, శివనాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్స్, వైసీపీ ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు











## మహానంది నవగ్రహ దీపారాధన వ్యవహారంపై మరోసారి వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ ఆగ్రహం

**దర్శనం అనంతరం భక్తులను అనవసరంగా 500600 మీటర్లు తిప్పుతున్నారని ఆరోపణ**

**5 నవగ్రహ దీపారాధన టికెట్ ఆదాయం కోసమే భక్తులకు ఇబ్బందులు పెడుతున్నారని విమర్శ**

**ఒకేచోట వేలాది దీపాలు వెలిగించడం వల్ల నవగ్రహ విగ్రహాలు దెబ్బతినే ప్రమాదమని ఆందోళన**

**దేవాదాయ శాఖ అధికారులు కమర్షియల్ ధోరణితో వ్యవహరిస్తున్నారని వీహెచ్‌పీ ఆరోపణ**

**మహానంది క్షేత్రంలో డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని నియమించాలని డిమాండ్**

**భక్తుల సౌకర్యాలు, ఆలయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**నంద్యాల సిటీ బ్యూరో జులై 8 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా మహానంది శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానంలో నవగ్రహ దీపారాధన వ్యవహారంపై మరోసారి విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాలను పక్కనబెట్టి ఆదాయానికే ప్రాధాన్యం ఇస్తున్నారని దేవాదాయ శాఖ అధికారులపై మండిపడ్డారు. సాధారణ దర్శనానికి వచ్చే భక్తులను దర్శనం అనంతరం నేరుగా బయటకు పంపకుండా, కేవలం నవగ్రహ దీపారాధన టికెట్ల ఆదాయం కోసం అవసరం లేకపోయినా 500 నుంచి 600 మీటర్ల దూరం ఆలయం చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. దీంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నవగ్రహాల వద్ద ఒకేసారి వందలాది, వేలాది దీపాలు వెలిగించడం వల్ల తీవ్రమైన వేడి ఏర్పడి, ఆ సెగతో నవగ్రహ విగ్రహాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ సంప్రదాయాలు, ఆగమశాస్త్రాలను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం ఆదాయం కోసం ఈ విధానం అమలు చేస్తున్నారని విమర్శించారు.మహానంది వంటి ప్రముఖ శైవ క్షేత్రంలో డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని నియమించాల్సి ఉండగా, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారినే ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కారణాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేవాలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుంటే, కిందిస్థాయి అధికారులు మాత్రం కమర్షియల్ ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నవగ్రహ దీపారాధన విధానాన్ని పునఃసమీక్షించాలని, ఆలయ పరిరక్షణకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్..



**రుద్రవరం ప్రతినిధి జులై 08 (నంది పత్రిక):** రుద్రవరంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో జూలై 6 నుండి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఏటీఎల్ ఇన్‌ఛార్జ్ నజియా మున్నీసా బేగం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, 'స్టెమ్ బూట్ సొల్యూషన్' సంస్థ సహకారంతో విద్యార్థులకు స్టెమ్ ఆధారిత కార్యకలాపాలు, సైన్స్ ప్రయోగాలు, టీమ్ వర్క్ మరియు ఆవిష్కరణల రూపకల్పనపై నిపుణులు ప్రత్యక్ష శిక్షణ అందించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ ప్రసాద్, యువరాజు, వైస్ చైర్మన్ లక్ష్మీ బాలకృష్ణులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువపత్రాలను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలుపుతూ, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రముఖులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సర్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

**-తప్పులు లేకుండా ఓటర్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి**

**- తహసీల్దార్ ఉమారాణి**

**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలో జరుగుతున్న సర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. బుధవారం మండలంలోని కొత్తపల్లిలో పోలింగ్ స్టేషన్లు 221,223 లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 12 గ్రామ పంచాయతీలకు గాను 25551 ఓటర్లు ఉన్నారన్నారు. అందులోనుంచి సర్ ప్రక్రియలో భాగంగా 16897 ఓటర్ల సవరణ పూర్తిచేయగా 66 శాతం పూర్తి అయిందన్నారు. మిగిలిన శాతాన్ని బీఎల్ ఓలు త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. అదేవిధంగా ఓటర్ల వివరాలను ఆన్లైన్ నందు నమోదు చేసేటప్పుడు సిబ్బంది తప్పులు లేకుండా చేయాలన్నారు. ఏదైనా తప్పులు చేస్తే ఓటర్లు ఓటుహక్కు కోల్పోయే అవకాశం ఉందన్నారు. కావున సిబ్బంది ఒకటికి రెండుసార్లు వివరాలు సరిచూసుకొని నమోదు చేయ్యాలని సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి చిన్నస్వామి ఉన్నారు.



# ఘనంగా వైఎస్సార్ 77 వ జయంతి వేడుకలు



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో, దుద్యాలలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కేక్ కట్ చేసి ఒకరికోకరు తినిపించుకొని జయంతి వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, పబ్లిసిటి వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు రహంతుల్లా, ఎంపీటీసీ బాలరాజు, బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రారెడ్డి, నాయకులు సోమల రవీంద్రారెడ్డి, ఉస్మాన్ బాషా, అచ్చిరెడ్డి, మొల్ల బాష, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నంది పత్రిక ఆత్మకూరు..** శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు... దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ గా వెళ్ళి నంద్యాల టర్నింగ్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి మహానేత సేవలను స్మరించుకున్నారు. తదనంతరం వైఎస్ఆర్ స్మృతివనం వద్ద లిశ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు,నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు...

# గూటుపల్లి రైతులకు ఊరట

### నిషేధిత జాబితా నుండి 2074 ఎకరాలు తొలగింపులి

### రైతుల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్

### గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని వెల్లడించిన మైనారిటీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

**అమరావతి, జులై 08. నంది పత్రిక:**నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని గూటుపల్లి గ్రామ భూములకు నిషేధిత భూముల జాబితా నుండి విముక్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గూటుపల్లి పరిధిలో నిషేధిత జాబితాలో కొనసాగుతూ వస్తున్న 2074.59 ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జీవో నెంబర్ – 77ను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. రైతుల వినతి మేరకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని గూటుపల్లి గ్రామ పరిధి లోని 142 సర్వే నెంబర్లలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసినట్లు మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.వక్ఫ్ ఆస్తుల జాబితాలోకి చేర్చడంతో ఇబ్బందులు రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రెవిన్యూ శాఖలో తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో రైతులకు సంబంధించిన, సాగు చేసుకుంటున్న భూములను నిషేధిత 22ఏ జాబితాలోకి చేర్చడం తో పట్టాదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామ పరిధిలోని భూములు కూడా ఆనాడు 22ఏ జాబితా లోకి చేరాయి. గ్రామంలో ఉన్న 215 సర్వే నంబర్లను (195 పట్టా భూములు, 18 సర్వీస్ ఇనామ్ భూములు మరియు 2 ఎండోమెంట్ భూములు) రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ఊ(1)(సి ) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితాలో వక్ఫ్ ఆస్తులుగా చేర్చారు. దీని ఫలితంగా దాదాపు 1,000 మంది ఖాతాదార్లు రిజిస్ట్రేషన్లు, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు పడుతూ వచ్చారు. గూటుపల్లి సమస్య మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వద్దకు వచ్చింది. వెంటనే స్పందించిన మంత్రి ఫరూక్ విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, వక్ఫ్ బోర్డు సీఈఓ యాకుబ్ భాషా లను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు విచారణ చేసిన అధికారులు గూటుపల్లి గ్రామంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చబడి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనని నివేదించారు. ఫలితంగా 142 సర్వే నంబర్లలోని 2074.59 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22–ఎ(1)(సి) కింద నిర్వహించబడుతున్న నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించాలని ఆదేశిస్తూ జీవో నెంబర్ –77 ను ప్రభుత్వం జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న మరో 613.84 ఎకరాల విస్తీర్ణం గల మిగిలిన 74 సర్వే నంబర్ల విషయంలో తదుపరి సవివరమైన పరిశీలన మరియు ధృవీకరణ అవసరముందని, త్వరలో దీనిని కూడా పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి ఉత్తర్వులు జారీ చేసిందని మైనారిటీ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కాగా తమ గ్రామ సమస్యను, రైతుల ఇబ్బందులను ప్రత్యేకంగా గుర్తించి నిషేధిత జాబితా నుండి తమ భూములను తొలగించడం పట్ల గూటుపల్లి రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.




# ఒక్క రూపాయికే రుచికరమైన ప్లేట్ చపాతి, కర్రి,పప్పు, నాన్యతకరమై భోజనం పంపిణీ నిరంతరప్రాయంగా కొనసాగున్నాయి..







### గోళ్ళ రాజేష్ సేవా కార్యక్రమాల నిర్వాహకులు

### సీనియర్ రిపోర్టర్ నూర్ భాషా..

**నంద్యాల సిటీ బ్యూరో జులై 8 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక్క రూపాయికే పేట్ చపాతి,కర్రి,పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన కరమైన భోజనం ప్రజలకు మీనాక్షి దేవి అమ్మవారి దీవెనలతో నంద్యాల ప్రజలందరి ప్రేమ, అభిమానులతో నిరంతరాయంగా కొనసాగుతున్నాయని గోళ్ళ రాజేష్ సేవా కార్యక్రమాల నిర్వహకులు సీనియర్ ఇప్పుడా నూర్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత సామాజిక సేవకుడు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్న విషయం గుర్తు చేశారు. అందులో భాగంగా 1రూపాయికే చపాతి,కర్రీ, పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన నాణ్యత కరమైనటువంటి భోజనం పంపిణీ కార్యక్రమం ఆ జగన్మాత మీనాక్షి దేవి ఆశీస్సులతో నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆప్యాయత ఆదర అభిమానాలతో ప్రజలందరికీ సంఘమిత్ర పక్కన ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఒక రూపాయికే ప్లేట్ చపాతి, మరియు ఒక రూపాయికి రుచికరమైన భోజనం పంపిణీ.. అదేవిధంగా గోళ్ళ రాజేష్ ఏర్పాటు చేసిన మొబైల్ క్యాంటీన్ ద్వారా ప్రతిరోజు నంద్యాల పట్టణంలోని ప్రధాన కూడల్లలలో సంచరిస్తూ మొబైల్ క్యాంటీన్ ద్వారా ఆకలిగా ఉన్న ప్రతి ఒక్కరికి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన ప్లేట్ చపాతి కర్రి పప్పు నాన్యతకరమై భోజనం పంపిణీ చేస్తూ కడుపు నింపుతూ మానవత్వానికి ప్రతీకగా నిలిచారు గోళ్ళ రాజేష్ అన్నారు. గోళ్ళ రాజేష్ పై నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ ఇంత ప్రేమ అభిమానాలు వారందరి ఆశీస్సులు ఇలాగే గోళ్ళ రాజేష్ పై కొనసాగాలని రానున్న కాలంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో మరికొన్ని నూతన సంక్షేమ పథకాలు సేవా కార్యక్రమాలు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగబోతున్నాయని ఈ సందర్భంగా నూర్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా భోజనం చేసిన కొందరు మహిళలు మాట్లాడుతూ ఈ కాలంలో కడుపులో పుట్టిన బిడ్డలే తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు అలాంటిది మహానుభావుడు రూపాయికే అందరు కడుపు నింపుతున్నందుకు మూల రాజేష్ ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.









## శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యపు పరాకాష్ట

# 'త్రీ-ఫేస్' లేదు.. చుక్క నీరు రాదు.. కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!

**నంది పత్రిక కల్లూరు** ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ, కనీస బాధ్యత మరిచి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారుల తీరుపై శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీవాసులు నిప్పులు చెరుగుతున్నారు. గత రెండు రోజులుగా కాలనీలో త్రీ–ఫేస్ కరెంట్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు నరకప్రాయమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. కేవలం సింగిల్ ఫేస్ కరెంట్ మాత్రమే ఇస్తూ.. మోటార్లు నడవడానికి అవసరమైన త్రీ–ఫేస్ సరఫరాను గాలికొదిలేయడం అధికారుల ఘోర నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**మూలపడ్డ మోటార్లు.. నీటి చుక్క కోసం వంద కుటుంబాల విలవిల!** ఉదయం లేచింది మొదలు ప్రతి ప్రాణికి అత్యంత అవసరమైనది తాగునీరు. ఈ కాలనీలో భూగర్భ జలాల నుంచి బోర్ల ద్వారా నీరు తోడాలంటే త్రీ–ఫేస్ కరెంట్ ఉండి తీరాలి. అయితే, గత 48 గంటలుగా త్రీ–ఫేస్ విద్యుత్ ముఖం చాటేయడంతో కాలనీలోని బోర్ల మోటార్లన్నీ పూర్తిగా మూలపడ్డాయి. ఫలితంగా, దాదాపు 100కు పైగా కుటుంబాలు చుక్క తాగునీరు కూడా దొరక్క అల్లాడిపోతున్నాయి. చిన్న పిల్లలు, పాలు తాగే పసిపాపలు, వృద్ధులు నిత్యావసరాలకు, నీరు లేక అల్లాడుతుంటే.. ఆ కంటిచూపు తమకు తగలనట్లే విద్యుత్ అధికారులు వ్యవహరిస్తుండటం అత్యంత దారుణం.

**ఆఫీసుల్లో ఫోన్లు వదిలేసి పరార్.. బాధ్యత అడిగితే లైన్‌మెన్ల జులుం!**

ఈ ఘోరమైన సమస్యపై కాలనీవాసులు గత రెండు రోజులుగా కరెంట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా, రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా అక్కడి ఏఈ (రాజు) గానీ, సిబ్బంది గానీ కనీసం స్పందించిన పాపాన పోలేదు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన లైన్‌మెన్లకు ఫోన్ చేస్తే.. బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సింది పోయి, తమ అహంకారాన్ని ప్రదర్శిస్తూ "మా నెంబర్లు మీకు ఎవరు ఇచ్చారు?" అంటూ కాలనీవాసులపైనే దురుసుగా, కరుకుగా విరుచుకుపడుతున్నారు. ప్రజల ఫిర్యాదులు వినకుండా ఉండేందుకు, ఆఫీసుల్లోనే అఫీషియల్ ఫోన్లను వదిలేసి బాధ్యతారహిత్యంగా చెక్కేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "మేము నెలనెలా ముక్కుపిండి బిల్లులు వసూలు చేసేటప్పుడు ఉన్న శ్రద్ధ.. సమస్య వచ్చినప్పుడు ఎందుకు లేదు? త్రీ–ఫేస్ మోటార్లు నడవక నీళ్లు లేక చస్తున్నాం.. ఈ నరకానికి సమాధానం చెప్పే నాథుడే లేడా?" అని కాలనీవాసులు కన్నీటితో, కడుపు మంటతో ప్రశ్నిస్తున్నారు.




**కలెక్టర్ గారూ.. ఈ అరాచకానికి అడ్డుకట్ట వేయండి!**

ప్రజా సమస్యల పట్ల ఇంతటి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ, విధులకు ఎగనామం పెట్టిన స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు), అలాగే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్న లైన్‌మెన్లపై ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ ఈ తీవ్రమైన నీటి, విద్యుత్ సంక్షోభంపై తక్షణమే స్పందించి, శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీకి త్రీ–ఫేస్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కాలనీ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# జూలై 14లోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించండి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఎస్ ఐ ఆర్ (ూ×=) స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ సంబధించిన ఎన్యుమరేషన్ ఫారాలు జూలై 14లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.బుధవారం ఆస్పరి మండల కేంద్రంలో జరుగుతున్న ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ రోజువారీగా ఎన్ని ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటై జేషన్ చేస్తున్నారో ఆరా తీశారు. ప్రస్తుతం రోజుకు సుమారు 70 ఫారాలు డిజిటై జేషన్ చేస్తున్నామని అధికారులు తెలియజేయగా, ఆ సంఖ్యను కనీసం 150 ఫారాలకు పెంచి లక్ష్య సాధన దిశగా వేగంగా పనిచేయాలని ఆదేశించారు. ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఇంటింటి సర్వే నిర్వహించాలని, మధ్యాహ్న సమయంలో సేకరించిన ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అలాగే సాయంత్రం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లిన ఓటర్లు ఇళ్లకు చేరుకునే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించాలని బీఎల్ఓలకు దిశానిర్దేశం చేశారు. విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) నేరుగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణతో పాటు డిజిటైజేషన్ పనులను మరింత వేగవంతం చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా శాతం వందకు పూర్తి చేసేలా కృషి చేయాలని ఆదేశించారు.

**జూలై 14లోపు ఫారాలు సమర్పించాలి**

ప్రస్తుతం జిల్లాలో 98 నుంచి 99 శాతం వరకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్ల వద్ద కూడా ఫారాలను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ జూలై 14వ తేదీతో ముగుస్తుందని, అందువల్ల ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫారం నింపి, తాజా ఫోటోతో పాటు అవసరమైన గుర్తింపు పత్రాలను జత చేసి గడువులోపు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో పారదర్శకమైన, ఖచ్చితమైన, సమగ్ర ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతవాణి, ఆర్ఎస్ డిప్యూటీ తహసిల్దార్ బ్రహ్మయ్య, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ సూపర్డెంట్ ఇంజనీర్ మనోహర్,

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి భాస్కర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రత్యేక ఓటరు సవరణ నిర్వహణపై అనుమానాలు...





## నిజమైన ఓటరుకు అన్యాయం చేయకండి... వైసీపీ

**నంద్యాల సిటీ బ్యూరో జులై 8 ( నంది పత్రిక )** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత నెల 15వ తేది నుండి నిర్వహిస్తున్న ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన బిఎల్ఓలు ఎన్యుమరేషన్ పత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి అందించి మ్యాంపింగ్ చేయాల్సి ఉన్నది. అయితే బీఎల్ ఓలు ఓటర్లకు పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ పత్రాలను అందించలేదని, గడువు దగ్గరలో ఉన్న నేపథ్యంలో అర్హత కలిగిన నిజమైన ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలు అందకపోతే విలువైన ఓటును కోల్పోవలసి వస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరికి ఎన్యుమరేషన్ పత్రాలను అందించాలని నిజమైన ఓటర్లకు తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే బాధ్యత అధికారులకు ఉందని తెలియజేస్తూ నేడు డీఆర్ఓ రామునాయక్ కు మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతారెడ్డి, వైసీపీ నేతలు సూర్యనారాయణరెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, శశికళారెడ్డి, దాల్మిల్ అమీర్, తదితర నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.

**అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...** బీఎల్ ఓలు ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలను నూటికి నూరు శాతం అందించామని తప్పుడు సమాచారం ఇస్తున్నారని, అందులో వాస్తవాలు లేవని, అధికారులు పరిశీలించి నిజమైన ఓటర్లకు తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని వారు పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలను బీఎల్ ఓలకు సమర్పించేందుకు ఈనెల 14వ తేది గడువు ఉండగా ఇంత వరకు నూటికి నూరు శాతం ఎన్యుమరేషన్ పత్రాలను అందించలేదన్నారు. ఇదిలా ఉంటే శ్రీశైలం నియోజక వర్గంలో దీూా లు నూరు శాతం ఎన్యుమరేషన్ పత్రాలను అందించామని చెప్పడం గమనార్హం అన్నారు . ఇప్పటికైనా అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. లేని పక్షంలో ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

# నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలి..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన 58 మందికి నియామక పత్రాలు అందజేత

**కడప, బ్యూరో చీఫ్ జూలై 8 నంది పత్రిక** ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. నిబద్ధతతో పనిచేస్తూ.. కుటుంబాలకు ఆసరాగా నిలవాలని.. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. కారుణ్య పథకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 58 మందికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన వారు.. ఇంట్లో పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ.. ఇటు ఉద్యోగ ధర్మాన్ని, అటు ఇంటి బాధ్యతలను మరువకుండా.. నిబద్ధతతో.. విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్ లో.. ప్రభుత్వ ఉద్యోగిగా నిర్వర్తించగలిగే విధులపై పూర్తి స్తాయి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎక్కడా కూడా అక్రమార్జనకు ఆశపడకుండా.. సక్రమమైన మార్గంలో నడుస్తూ.. ఉద్యోగ ధర్మంలో గౌరవాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కలెక్టరేట్ ఏ.ఓ. గంగయ్య, ఉద్యోగాలు పొందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతికతతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి..!





## జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి.. ప్రతిభ బయోటెక్‌కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకార కార్యక్రమం ప్రారంభం

**కడప (వీరపునాయుని పల్లి) బ్యూరో చీప్ జూలై 8 నంది పత్రిక** వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అన్నారు. బుధవారం వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలోని "ప్రతిభ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్" ఆధ్వర్యంలోని "ఆర్ఎం కిసాన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు "కృషి విజ్ఞాన కేంద్రంబారామతి" మధ్య సాంకేతిక సమాచార పరస్పర అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి ప్రారంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య పోషక నిర్వహణ, సేంద్రియ సాగు, నీటి పొదుపు సాంకేతికతలు, సమగ్ర పంటల యాజమాన్య విధానాలను రైతులు అవలంబించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి శాస్త్రవేత్తల సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతిభ బయోటెక్ సంస్థ రైతాంగ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 2023లో వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలో 95 ఎకరాల విస్తీర్ణంలో ఆర్ఎం కిసాన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, దేశ రైతాంగానికి శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానాన్ని చేరవేయాలనే లక్ష్యంతో ఈ పరిశోధన, శిక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఆర్ఎం కిసాన్ సెంటర్‌లో రైతులకు పూర్తిగా ఉచితంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సేంద్రియ వ్యవసాయం, పోషక పదార్థాల సమతుల్య వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల నిర్వహణ, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. రైతుల ఆదాయం పెంచే వినూత్న వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా పరిచయం చేయడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అలాగే.. కృషి విజ్ఞాన కేంద్రంబారామతి శాస్త్రవేత్తలతో సాంకేతిక సహకారానికి శ్రీకారం చుట్టడం ద్వారా అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులపై నిపుణుల మార్గదర్శకంతో రైతులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ భాగస్వామ్యం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 16 రాష్ట్రాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సహజ, సేంద్రియ, స్థిరమైన వ్యవసాయ విధానాలపై రైతులకు నిరంతరం శిక్షణ అందిస్తున్న ఆర్ఎం కిసాన్ ప్రతినిధుల బృందం, మన జిల్లాలో కూడా రైతులకు సమగ్ర వ్యవసాయ సేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో నవీన ఆవిష్కరణలకు వేదికగా ఆర్ఎం కిసాన్ సెంటర్ అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, స్థానిక నాయకులు పుత్తా నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవి చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్‌కు స్మృతివనంలో ఘన నివాళులు

## వైఎస్సార్ ఆశయ సాధనే ప్రతి కార్యకర్త లక్ష్యం: శిల్పా భువనేశ్వర్ రెడ్డి



**వెలుగోడు, జులై 8 (నంది పత్రిక):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ స్మృతివనం వద్ద ఘన నివాళుల కార్యక్రమం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు భువనేశ్వర్ రెడ్డి శిల్ప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్మృతివనంలో నీ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ప్రజాసేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శిల్పా భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే స్వర్ణయుగమని అన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ సేవల చిరస్మరణీయమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మహానేత ఆశయాలను తీసుకెళ్లడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. "వైఎస్సార్ అనేది కేవలం ఒక పేరు కాదు... అది పేదలపై ప్రేమకు, ప్రజాసేవకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలోనే పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.

# గర్భిణీ స్త్రీలకు అన్నదానం



**సిరివెళ్ల. జూలై 08 . (నంది పత్రిక ):** సిరివెళ్ల (మండలం )ఎర్రగుంట్ల "ప్రాథమిక ఆరోగ్య కేంద్రం" నందు "ప్రధానమంత్రి మాతృత్వసురక్ష యోజన "కార్యక్రమం క్రింద గర్భిణీ స్త్రీలకు, స్థానిక డాక్టర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక గైనకాలజిస్ట్, ప్రత్యేక చికిత్సలు నిర్వహించడం జరుగుతుంది, ఈ చికిత్స లకు హాజరయ్యే, గర్భిణీ స్త్రీలకు, వారివెంట వచ్చు సహాయకులకు,"స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్"ఆధ్వర్యంలో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ నెల భోజన వసతి కి నంద్యాల వాస్తవ్యులు ముక్కమల్ల మహేష్ బాబు ధర్మపత్నిలక్ష్మి కుమారి వారి కుమారుడు జితేంద్ర కోడలు జ్యోతి,కుమార్తె అల్లుడు హారిక రిషిక్ ,ముక్కమల్ల గొల్ల శేఖర్ బాబు వారి ధర్మపత్ని విజయలక్ష్మి వారి కుమారులు కుమార్తె జగదీష్ మరియు శ్రీవిద్యలు సహకరించారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 57 వేల చెక్కును అందజేసిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల జులై 8 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామానికి చెందిన బెల్లం సుబ్బారెడ్డి అను క్యాన్సర్ వ్యాధి గ్రస్తునికి ,డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,పార్టీ కార్యాలయంలో, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 57 వేల రూపాయల చెక్కును బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు బెల్లం సుబ్బారెడ్డి,రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబుఎనాయుడుకు, డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞత అభి వందనములు తెలియ జేశారు.

# లోన్ యాప్ అప్పుల తంటా కొడుకును పీకాసి కట్టేతో కొట్టిన తండ్రి కొడుకు మృతి

## తల్లి పిర్యాదుమేరకు తండ్రి పై హత్య కేసు నమోదు



**కోవెలకుంట్ల జులై 8నందిపత్రిక** కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామంలో విషాద సంఘటన జరిగింది. లోన్ యాప్ ల ద్వారా అప్పులు తీసుకొని అప్పు చెల్లించేందుకు ఇంటిని సతాయిస్తున్న కొడుకు వంశీని( 21) తండ్రి వసంతుడు పికాశి కట్టేతో తలపై బాదాడు . దింతో కొడుకు వంశీ మృతి చేందాడు . ఈ ఘటన బుధవారం కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో జరిగింది. సీఐ హనుమంత నాయక్ తెలిపిన వివరాల మేరకు కంపమళ్ళ గ్రామంలోని బీసి కాలనిలో నివాసముంటున్న మేకల వసంతుడు, లిళావతికి ఒక కొడుకు కూతురు సంతానం. కూలినులు చేసుకునే వీరు కొడుకు వంశీని బీసీఏ వరకు చదివించారు. అయితే కొడుకు వంశీ గత ఐదు. నెలలుగా ఇంటివద్దనే ఉంటున్నాడు. లోన్ యాప్ ల ద్వారా అప్పులు తీసుకొని అవి చెల్లించేందుకు రోజు ఇంటిలో గొడవ పడేవాడని,ఈ విషయమై తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ జరిగేదని దింతో తండ్రి వీడి మానసిక పరిస్థితి సరిగా లేదని భావించేవాడని దీనికి తోడు లోన్ యాప్ ద్వారా తీసుకున్న అప్పు చెల్లించేందుకు ఇప్పటికే 40000 కాజేసాడని తండ్రి కోపపడి బుధవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో పడుకున్న వంశీని పీకాసి కట్టేతో తల పై బాధడంతో రక్తగాయాలతో వంశీ మృతి చెందాడని వెల్లడించారు. తల్లి లీలావతి పిర్యాదు మేరకు వసంతుని పై హత్య కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. సీఐ,ఎసై హనుమంత నాయక్,మల్లికార్జున రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా మిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## దేవాలయ భూముల వేలం పాటల్లో తగ్గిన ఆదాయం.



**రుద్రవరం ప్రతినిధి జులై 08 (నంది పత్రిక):** మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయ భూముల కౌలు వేలంపాటల్లో ఆదాయం తగ్గినట్లు అధికారులు తెలిపారు. బుధవారం దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి టి , రామాంజనేయ శర్మ మాట్లాడుతూ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం సంబంధించి 22.96 ఎకరాల మాన్యం భూములు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 2026 ,2027 సంవత్సరానికి కౌలుకు వేలం పాటలు నిర్వహించగా రూ 2 లక్షల 82000 రూపాయలు వచ్చాయన్నారు. గత ఏడాది రూ 3 లక్షల 44000 ఆదాయం రాగాఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆదాయం తగ్గిందన్నారు. ఈ వేలం పాటల్లో నంద్యాల గ్రూపు దేవస్థానంలో ఈవో వేణునాధ రెడ్డి, సిబ్బంది నరసింహ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బేతంచెర్ల పట్టణంలో ఎస్ఐఆర్ 63 శాతం పూర్తి.

### నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్.



**బేతంచెర్ల జులై 8 ( నందిపత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితీ పరిధి నందు ఓటర్ల ముసాయిదా జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కార్యక్రమం సుమారుగా 63 శాతం ఇప్పటికీ పూర్తయ్యిందని నగర పంచాయితీ కమీషనర్ హరిప్రసాద్ బుధవారం నాడు తెలియ జేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల నగర ప్రజలందరూ సహకరిస్తే, ఈ ప్రక్రియ తుది గడువైన జులై 14 వ తేది నాటికి,100 శాతం పూర్తి చేయుటకు అవకాశము కలదని తెలిపారు. ఈ ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర కీలకం. కనుక బిఎల్ఓలు పూర్తి సహాకారం అందించి ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ కార్యక్రమంను పూర్తి చేయాలని కమీషనర్ కోరారు.

## డీపీఆర్‌ల రూపకల్పనలో సమగ్ర దృక్పథం అవలంబించాలి.

### నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి



**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 8 నంది పత్రిక** నగర దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (డీపీఆర్‌లు) రూపకల్పనలో సమగ్ర, సమీకృత విధానాన్ని అనుసరించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా తిరుపతిని లిసిటీ ఆఫ్ ట్యాంక్స్ అండ్ లేక్స్"గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) రూపొందించిన "క్లైమేట్ రెసిలియంట్ ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్" కాన్సెప్ట్ నోట్‌పై బుధవారం తుడా కార్యాలయం లో నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చారిత్రాత్మకంగా తిరుపతి ప్రాంతం పరస్పరం అనుసంధానమైన చెరువులు, కుంటలు, ఫీడర్ కాలువలు, సహజ డ్రైనేజీ వ్యవస్థల ద్వారా అభివృద్ధి చెందిందన్నారు. ఈ వ్యవస్థలు వరదల తీవ్రతను తగ్గించడం, భూగర్భ జలాలను పునరుద్ధరించడం, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అయితే, వేగవంతమైన పట్టణీకరణ, చెరువుల్లో పూడిక పేరుకుపోవడం, నీటి వనరుల విస్తీర్ణం తగ్గిపోవడం, సహజ డ్రైనేజీ మార్గాలు మూసుకుపోవడం, చెరువుల మధ్య అనుసంధానం కోల్పోవడం, ఆక్రమణలు, మురుగు మరియు వ్యర్థ జలాలు నీటి వనరుల్లోకి చేరడం వంటి కారణాల వల్ల సహజ వరద నియంత్రణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తుడా కార్యదర్శి డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ, తిరుపతి పరిసర ప్రాంతాల్లో గుర్తించిన 23 నీటి వనరుల పునరుద్ధరణతో పాటు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా బలోపేతం చేయాలని టీయూడీఏ ప్రతిపాదించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో ఈ నీటి వనరులన్నీ గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నీటి వనరులు, వాటి అనుసంధాన కాలువలు, సహజ డ్రైనేజీ వ్యవస్థలను శాస్త్రీయంగా పునరుద్ధరించి సంరక్షించకపోతే, 2021 నవంబర్‌లో సంభవించిన తీవ్ర వరదల వంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సభా వేదిక వద్ద అయినా తాను చర్చకు సిద్ధమే - మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8 నంది పత్రిక**అహోబిలం పుణ్యక్షేత్రంలో జరిగిన అక్రమాలు నిరూపించే ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డితో కలసి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అనవసర రాద్ధాంతం చేస్తున్నదని ఆరోపించారు. పోలీసులతో అనుమతి తీసుకొని బహిరంగ చర్చకు తాను ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రేపు బనగానపల్లె పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సభా వేదిక వద్ద అయినా కూడా తాము చర్చకు సిద్ధమేనని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి సింగం వెంకటేశ్వర్ రెడ్డి, వైకాపా మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ బాబూలాల్, మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

### ఆస్పరి జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, అదే సమయంలో బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. బుధవారం ఆస్పరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆత్మీయంగా ముఖాముఖి నిర్వహించి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే లక్ష్యంతో చదవాలని సూచించారు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో విజయం సాధించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో కలెక్టర్, డాక్టర్, పోలీసు అధికారి, ఇంజనీర్, ఉపాధ్యాయుడు వంటి ఉన్నత పదవులను లక్ష్యంగా పెట్టుకున్న వారు ఎంతమంది ఉన్నారని అడిగి వారిని ప్రోత్సహించారు. పెద్ద కలలు కనాలని, ఆ కలలను సాధించేందుకు పట్టుదలతో శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా బాలికలను ఉద్దేశించి జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసినా వెంటనే తమ ఉపాధ్యాయులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, బంధువులకు కూడా బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఇంట్లో ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్కాచెల్లెళ్లను తప్పనిసరిగా చదివించాలని తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశ్నించిన కలెక్టర్ అక్కడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల పరిస్థితి, పరిశుభ్రత, ఇతర మౌలిక వసతులపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎటువంటి ఇబ్బందులు లేవని, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. కుటుంబ విలువల గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఆస్తి వివాదాల కారణంగా అన్నదమ్ముల మధ్య విభేదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ బంధాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అవసరమైతే ఒకరికొకరు త్యాగం చేయడం నేర్చుకోవాలని, ప్రేమాభిమానాలతో కలిసి మెలిసి జీవించాలని విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాలల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ (×ఎ=హా) కాల్స్ విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను కూడా స్వయంగా తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచడం కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు. మొబైల్ ఫోన్ల వినియోగంపై కూడా విద్యార్థులకు సూచనలు చేశారు. మొబైల్‌ను విద్యాభ్యాసం, జ్ఞానార్జన, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, అనవసరమైన విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా రుచి చూసి ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం గురించి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, మెనూ అమలు, వంటశాల పరిశుభ్రతను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి కుటుంబానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, ఎంపీడీవో గీతవాణి, ఆర్.ఎస్. డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్య, గ్రామీణ నీటిపారుదల శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయండి







### జిల్లా కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో చీఫ్, జూలై 8 నంది పత్రిక** తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జూమ్ కన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి స్మార్ట్ సిటీ లో భాగంగా తిరుపతి పట్టణంలో చేపట్టిన నిర్మాణాల పనుల పురోగతిపై సమీక్షించి నిర్దేశించిన కాల పరిమితిలోపుల పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సంబంధించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ తుడా వి సి మరియు జేసి ఆర్ గోవిందరావు, తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రామచంద్ర, ప్రొఫెసర్ రమా శ్రీ, సీఈఓ మరియు ఎండి యు శారదా దేవి, స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గూటుపల్లె ప్రాంత రైతులకు భారీ ఊరట.

### 22 ఎ.నిషేధిత జాబితా నుంచి 2074.59 ఎకరాల భూములకు విముక్తి.

**బేతంచెర్ల జులై 8 ( నందిపత్రిక ).**

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం లోని, బేతంచెర్ల మండలం గూటుపల్లె గ్రామ ప్రాంత రైతులకు కూటమి ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. గ్రామ ప్రాంత పరిధిలో గత కొన్నేళ్లుగా 22 ఎ. నిషేధిత భూముల జాబితాలో కొనసాగుతున్న 2074.59 ఎకరాల భూములను, నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం జీవో నెం.77ను బుధవారం జారీ చేసింది. ఈ నిర్ణయంతో గూటుపల్లె గ్రామ పరిధిలోని 142 సర్వే నంబర్లకు చెందిన వందలాది మంది రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించి నట్లు అయ్యింది.. భూములు నిషేధిత జాబితాలో ఉండటంతో, రైతులు రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు, ఇతర భూ సంబంధిత లావా దేవీలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల విజ్ఞప్తులు, ప్రజాప్రతినిధుల ప్రయత్నాల మేరకు, కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏర్పడిన సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తూ, రైతులకు న్యాయం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గూటుపల్లె ప్రాంత రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ నిర్ణయం వెలువడటంతో,గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. రైతులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి,అలాగే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గూటుపల్లె రైతుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించడం పట్ల రైతులు "ఈ సహాయాన్ని ఎప్పటికీ మరచిపోలేం" అంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# ఉద్యోగులు విధుల నిర్వహణతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి





### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ జులై 8 నంది పత్రిక** ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, అందువల్ల ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలంటే ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవన విధానం, పని ఒత్తిడి, ఆహారపు అలవాట్ల కారణంగా మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన వైద్య చికిత్స తీసుకుని తీవ్రమయ్యే పరిస్థితులను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే మహిళలు తమ ఆరోగ్య సంరక్షణకు కూడా సమయం కేటాయించాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కలెక్టరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని కోరారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఉద్యోగుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్న జాయింట్ కలెక్టర్, ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టరేట్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక బాధ్యతలో భాగంగా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని మరిన్ని ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి బి.అరుణకుమారి, డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వీరభద్రరావు, ఎల్‌డీఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, ఎకో బ్యాంకింగ్ హెడ్ చంటి కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ముడి మేళ సుబ్బరాయుడు గారి 11వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు : ముడిమేల నాగ కుమార్ రాజ్





**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల కేంద్రంలోని కాపు పేటకు చెందిన దివంగత ముడిమేళ సుబ్బరాయుడు గారి 11వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపు సామాజిక నేత ముడిమేల నాగ కుమార్ రాజ్ తెలియజేశారు. జులై 8 బుధవారం శిరివెళ్ల మరియు నంద్యాల ప్రాంతంలోని అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాగ కుమార్ రాజ్ తెలియజేశారు. దివంగత సుబ్బరాయుడు గారి సతీమణి పెద్దక్క సైతం వర్ధంతి వేడుకలలో పాల్గొంటున్న సందర్భంగా సుబ్బరాయుడు గారి కుమారులు కోడల్లు మనుమళ్లు మనమరాలు అయినటువంటి ముడిమేళ నాగ కుమార్ రాజ్ ఆయన సతీమణి విజయలక్ష్మి తేజ నాగ ఫణీంద్ర కుమార్ సందీప్ కుమార్ నాగప్రవల్లిక తదితరులతో పాటు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సైతం వర్ధంతి వేడుకలలో మరియు సేవా కార్యక్రమాలలో పాల్గొంటారని ఎం ఎస్ ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

# జూలై 10న వీరవాసరంలో భీమవరం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

### ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జులై 8 నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మూడవ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ నెల జూలై 10వ తేదీ శుక్రవారం వీరవాసరం మండలం, వీరవాసరం లోని తులసి కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో ప్రజలు ఒక్కచోటే తమ సమస్యలను వివరిస్తూ సంబంధిత శాఖల సేవలను పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. సాధ్యమైన మేరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు లేదా అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉదయం 9.30 గంటలకే వీరవాసరం తులసి కన్వెన్షన్ హాలుకు చేరుకొని తమ శాఖలకు సంబంధించిన కౌంటర్ల వద్ద అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, సహాయ డెస్కులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. భీమవరం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మీరు చేసిన ఆరోపణ పైన అహోబిలంలో డెబిట్ కు నేను సిద్ధం మీరు సిద్ధమేనా

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### నాపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా, లేదంటే మీ ఇంటికి వస్తా! ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8, నంది పత్రిక** నాపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నిరూపిస్తే సీఎం సమక్షంలో నేను రాజీనామా చేసి, రాజకీయాలకు దూరంగా ఉంటానని, వాస్తవాలు నిరూపించ లేకపోతే గంగుల నాని ఇంటి దగ్గరికి వస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హెచ్చరించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గంగుల నానీ నాపై చేసిన ఆరోపణ పైన అహోబిలంలో డెబిట్ కు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మీరు చేసిన ఆరోపణలు సాయంత్రం లోపల నిరూపించలేక పోతే గంగుల నాని ఇంటి మీదికి వస్తా అంటూ హెచ్చరించారు. అలాగే తమిళనాడుకు తలనీలాల టెండర్ అంశంలో గంగుల నాని చూపిస్తున్న ఒప్పంద పత్రాలు ఆయనకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టెండర్ల విషయంలో స్పష్టత లేకపోవడం వల్లే తాము అభ్యంతరం తెలిపామని, దాన్ని అడ్డుకున్నామని స్పష్టం చేశారు. మాజీ సి ఎ ఒ పార్థసారధి పై ఇతర రాష్ట్రాల్లో చీటింగ్, క్రిమినల్ కేసులు ఉన్నాయని, రాంచీ కోర్టు ఆయనను "పర్మనెంట్ అంబాసిడర్"గా ప్రకటించారని ఆరోపించారు. అలాంటి వ్యక్తిపై నమ్మకం లేకపోవడం వల్లే టెండర్ల విషయంలో సందేహాలు వ్యక్తం చేస్తున్నామని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల కారణంగా టెండర్లను వాయిదా వేస్తున్నట్లు సీఎవో అధికారికంగా లేఖ ఇచ్చారని తేలిపారు. టెండర్లు వాయిదా పడిన తర్వాత కూడా తమిళనాడు సంస్థతో ఒప్పందం ఎలా జరిగిందో గంగుల నాని సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సిద్ధాంతాలకు అంకితభావంతో సేవలందించిన మహానేత వైఎస్సార్

### ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జనహృదయనేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి

### వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

**కర్నూల్ సిటీ నందిపత్రిక** జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు . డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని దేశం గర్వించదగ్గ నాయకుడిగా స్వచ్ఛమైన పాలన ప్రజలకు అందించారని అలాగే కాంగ్రెస్ అధిష్ఠానం రాజశేఖర రెడ్డి కి పూర్తి స్వేచ్ఛ నిచ్చిందని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా అమలు చేయని పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన ఎప్పటికీ కాంగ్రెస్ వాది అని, వితంతు, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లను రెండు వందల నుంచి రెండువేల రూపాయలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలిచిందని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోని ముఖ్య మంత్రులకు ఆదర్శంగా నిలిచారని క్రాంతి నాయుడు పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77 వ జయంతి కార్యక్రమంలో కార్యకర్తల సమావేశంలో పై విధంగా ఆయన సేవలను కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక స్టేట్ బ్యాంక్ సర్కిల్ నందలి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉండవల్లి వెంకటన్న, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాద్రి బాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎన్ సుంకన్న, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, మాజీ కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం, యు శేషయ్య, అబ్దుల్ హై మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నస్వామి, హైమావతి కాంగ్రెస్ నాయకులు పాట్రిక్ డేవిడ్, అతిఫ్ అలీ ఖాన్, విజయభాస్కర్, ఐ ఎన్ టి సిటి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మహిళా కాంగ్రెస్ ఆర్ మద్దమ్మ, సలోమి మొదలగువారు పాల్గొన్నారు.



## శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల వ్యవహారంలో పారదర్శక విచారణ జరపాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత



**కర్నూల్ సిటీ నందిపత్రిక** అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి తదితర విరాళాల నిర్వహణలో చోటు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చిన అవకతవకలపై సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన శ్రీరామ జన్మభూమి ఆలయ విరాళాల నిర్వహణలో అక్రమాల ఆరోపణలు రావడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోనే నగలు కరిగించడం, నగదు గల్లంతు కావడం వంటి అంశాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. విరాళాల వ్యవహారంలో కొంతమంది సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లు సంబంధిత ట్రస్ట్ ప్రకటించినప్పటికీ, మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి వాస్తవాలను దేశ ప్రజలకు వెల్లడించాలని ఆమె కోరారు. భక్తుల విరాళాల నిర్వహణలో ఆధునిక పద్ధతులు, కఠిన పర్యవేక్షణ, పూర్తి లెక్కల పారదర్శకత ఉండే విధంగా కేంద్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ ధన్యవాదాలు తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా నమ్మకానికి భంగం కలిగించే ఏ అవినీతి జరిగినా దానిపై నిష్పక్షపాత విచారణ జరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, డిసిసి మాజీ కార్యదర్శి యు శేషయ్య, హుస్సేన్ మొదలగువారు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తుందికూటమిప్రభుత్వం.

**నేరస్తులను దేశద్రోహులను వెనకేసుకొస్తున్న వైయస్ జగన్.**

**గత ప్రభుత్వంలో జగన్ సుగాలి ప్రీతి కేసు జీవో**

**ఒక కరపత్రం అని సుగాలి పార్వతి చించలేదా..**

**జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు రాష్ట్రంలో అశాంతి నెలకొల్పడానికి కుల ,మత ,ప్రాంత గొడవలను సృష్టిస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత కు ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తూ కూటమి ప్రభుత్వం యువత పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానిక ఉపాధి కి కృషి చేస్తుంటే నేరాలు చేస్తున్న యువతకు చేయూతను ఇస్తూ సపోర్ట్ చేస్తున్న వైసీపీ కుల మత రాజకీయాలకు తెరలేపిందని ప్రో నాగేశ్వర్ రావు లాంటి వారిని ఇంకొంత మంది వైసీపీ పెయిడ్ ఆర్టిస్ట్ లను వాడుకుంటూ నీచమైన భాషలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిట్టిస్తూ తిరిగి జనసైనికులు మాట్లాడితే తెలంగాణ వాదం అడ్డు పెట్టుకుని ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వారి ప్రయత్నాలు ఉన్నాయని ప్రశ్న రావణ్ అని పేరేందుకు పెట్టుకుని కేవలము హిందువులను మాత్రమే టార్గెట్ చేస్తూ వాళ్ళ మనోభావాలను దెబ్బతీస్తూ, దేశ విద్రోహులకు సపోర్ట్ చేస్తున్న ప్రశ్న రావణ్ కు మీరెందుకు మద్దతు ఇస్తున్నారు అని వై యస్ జగన్ ని ప్రశ్నిస్తున్నామని అన్నారు. సుగాలి పార్వతి వై యస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నపుడు ఫేక్ జి ఓ ఇచ్చాడు అని చింపేసిన మీరు ఆరోజు జగన్ మీద ఎందుకు కేసు పెట్టలేదు. సుగాలి పార్వతి మీరు జడ శ్రావణ్ కేసు కోసం నన్ను 25 లక్షలు లంచం అడిగారని మీడియా ముందు చెప్పి ఈరోజు ఆదే జడ శ్రావణ్ మనిషితో కలిసి గన్నవరం వెళ్ళి అక్కడ ఎందుకు కేసు పెట్టారు అని మండిపడ్డారు. మీలాగా ప్రజలందరూ మంచి చేసిన వాళ్ళమీద కేసు పెట్టుకుంటు పోతే రాష్ట్రం లో ఎవరు ఎవరికి మంచి చేయాలి అన్నా కూడా భయపడేలా చేస్తున్నారని మీరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నపుడు ఆదుకున్నది, మీకు జరిగిన అన్యాయాన్ని ట్విట్టర్ లో ట్రెండ్ చేసి వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురి అయింది జనసైనికులు కాదా వారికి ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం జనసేన నాయకులు బజారి, కొండల్, షబ్బీర్, సుధాకర్, మధు, ఈరేష్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరం ఎస్సీ కాలనీలో రూ.3 లక్షలతో కొత్త బోర్ ఏర్పాటు

### తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు

**పోరుమామిళ్ల, జూలై 8 (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రామేశ్వరం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.3 లక్షల వ్యయంతో కొత్త బోర్ ఏర్పాటు చేశారు.





ఎంపిటిసి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు పూర్తయ్యాయి. కొత్త బోర్ ద్వారా ఎస్సీ కాలనీలోని అనేక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా వేసవి కాలంలో తీవ్రంగా ఎదురయ్యే నీటి కొరతకు ఈ బోర్ ఉపశమనం కలిగిస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త బోర్ ఏర్పాటుతో కాలనీవాసులకు ఇంటి సమీపంలోనే తాగునీరు లభించే అవకాశం ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు. దీంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు నీటి కోసం పడే ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## ఘనంగా దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8, నంది పత్రిక** దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్బంగా బుధవారం ఆళ్ళగడ్డ పట్టణంలోని 4 రోడ్ల కూడలిలోని డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి, వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, నాసరి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ చింతకొమ్మదిన్నె ప్రభాకర్ రెడ్డి మాజీ కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం





అబ్దుల్లాపూర్మెట్ మండలం,ఆదిభట్ల సర్కిల్, తొర్రూరు డివిజన్ పరిధిలోని మునగనూర్ గ్రామంలో సర్వే నెం.44లో కబ్జాకు గురైన రూ.200 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరిశీలించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మునగనూర్ సర్వే నెం.44లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమి గత 70 సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగానే ఉంది అన్నారు.తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరి దృష్టి ఈ భూమిపై పడుతుందని గుర్తించి,ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయించామన్నారు.15 సంవత్సరాల పాటు ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాకుండా ఈ భూమిని కాపాడాం అని భవిష్యత్తులో కాలనీవాసుల అవసరాల కోసం వినియోగించాలని భావించామని,కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్నారు.మొదట ఈ వ్యవహారంపై ఎంపీ,ఎమ్మెల్యే మధ్య విభేదాలు వచ్చినా,తర్వాత రాజీ కుదుర్చుకుని పక్కా ప్రణాళికతో కబ్జా చేశారు.ముందుగా కంబాలపల్లి సులోచన పేరుపై,అనంతరం గోపాల్ పేరుతో రాత్రికి రాత్రే అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్లు జరిపించారు.ఈ వ్యవహారం వెనుక ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్యే సోదరుడు కీలక పాత్ర పోషించారు.15 సంవత్సరాలుగా ఎలాంటి వివాదం లేని ప్రభుత్వ భూములు ఇప్పుడు ఒక్కసారిగా ఎందుకు కబ్జాలకు గురవుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకో... దోచింది దాచుకో అనే విధానంతో వ్యవహరిస్తోందనే అనుమానం ఉందన్నారు.ఇలాంటి అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఇదే కాకుండా నియోజకవర్గంలో చాలా చోట్ల భూములు కబ్జాకు గురవుతున్నాయి,ముందు ముందు అన్ని బయటపెడతామన్నారు.30,40 సంవత్సరాలు ప్రభుత్వ సేవలో ఉంటారు.ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉండే రాజకీయ నాయకుల కోసం ప్రభుత్వ భూములను కబ్జా చేయించి మీ ఉద్యోగాలను,మీ జీవితాలను ప్రమాదంలో పడేయొద్దు అని అధికారులను హెచ్చరించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చివరి వరకు పోరాడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కబ్జాలను సహించం...ఊరుకోం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి,స్థానిక మాజీ కౌన్సిలర్ మోహన్,సీనియర్ నాయకులు ప్రభువర్ధన్ రెడ్డి,శంకర్ నాయక్,శ్రీకాంత్ రెడ్డి,గౌతం రెడ్డి,అబ్దుల్లాపూర్ మెట్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్,సీనియర్ నాయకులు పూజారి చక్రవర్తి,బిందు రంగారెడ్డి,లక్ష్మారెడ్డి శశివర్ధన్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాలని వాసులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి అక్రమాలపై సిట్ దర్యాప్తు.. 2020 నుంచి భూ లావాదేవీలన్నీ పరిశీలన

ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా ఈ అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం.ధరణి పోర్టల్ ద్వారా జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ అక్రమాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే పలు జిల్లాల్లో వెలుగుచూసిన భూ యాజమాన్య మార్పులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు, సాంకేతిక లోపాల దుర్వినియోగం వంటి అంశాలపై మరింత లోతైన విచారణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. సిట్‌లో రెవెన్యూ, పోలీస్, సైబర్ క్రైమ్, ఐటీ శాఖలకు చెందిన అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులకు చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. సాంకేతికంగా జరిగిన మార్పులను గుర్తించడంతో పాటు, వాటి వెనుక ఉన్న వ్యక్తులు, నెట్‌వర్క్‌ను వెలికితీయడమే ఈ బృందం ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన 2020 సంవత్సరం నుంచి జరిగిన అనుమానాస్పద భూ లావాదేవీలను సిట్ పరిశీలించనుంది. మ్యుటేషన్లు, యాజమాన్య హక్కుల మార్పులు, నిషేధిత జాబితాలోని భూముల బదిలీలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరిగిన మార్పులపై ప్రత్యేక దృష్టి సారించనుంది. సిట్‌కు సంబంధించిన మార్గదర్శకాలు ఒకటి రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి సహా పలు జిల్లాల్లో వేలాది ఎకరాల భూముల హక్కులు అనుమానాస్పదంగా మారినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు కూడా అక్రమంగా బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా ఇప్పటికే పలు జిల్లాల్లో అనుమానితులను ప్రశ్నిస్తున్న అధికారులు, ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు అక్రమాల లింకులు ఉన్నట్లు గుర్తిస్తున్నట్లు సమాచారం. రెవెన్యూ అధికారులు, ధరణి ఆపరేటర్లు, మాజీ ఆపరేటర్లు, దళారులు, మరికొందరు కీలక వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఏడాది ప్రారంభంలో యాదాద్రి భువనగిరి, జగిత్యాల జిల్లాల్లో రిజిస్ట్రేషన్ ఫీజుల దారిమళ్లింపు వ్యవహారం వెలుగుచూడగా, సుమారు 4,100 లావాదేవీలను అధికారులు అనుమానాస్పదంగా గుర్తించారు. కొన్ని జిల్లాల్లో భూముల హక్కులు గుట్టుగా మారిన కేసులు కూడా విచారణలో ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ధరణి ఆపరేటర్లపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న అనుమానితుల నుంచి కీలక సమాచారం లభించడంతో, అక్రమాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై అధికారులు మరింత దృష్టి పెట్టారు. ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా ఈ అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా కుక్కునూరుపల్లి తహసీల్దార్ సుజాతను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

భూముల పోర్టల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 56 దస్త్రాలను ఆమోదించడం, అసైన్డ్ భూముల వారసత్వ బదిలీల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో సుమారు 448 ఎకరాల భూముల హక్కుల్లో మార్పులు జరిగినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. సిట్ ఏర్పాటు అనంతరం ధరణి పోర్టల్‌కు సంబంధించిన గత కొన్నేళ్ల భూ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ

జిల్లాలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, మిషన్ భగీరథ తదితర శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతమైన నివారణ చర్యల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూడడంతో పాటు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే వెంటనే ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన మందులు, వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్‌ను కచ్చితంగా నిర్వహించాలని, ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యతను పరీక్షించాలని తెలిపారు. నిబంధనలు పాటించని ఆర్‌ఓ ప్లాంట్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోని ఆర్‌ఓ ప్లాంట్లను కూడా తనిఖీ చేసి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు.మండల వైద్య అధికారులు అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే డెంగ్యూ దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. వర్షాలు కురిసిన మరుసటి రోజు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో డ్రై డే నిర్వహించి, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరవేయాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల నమోదును వంద శాతం పూర్తి చేసి వారికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, మందులు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని చెప్పారు.అన్ని రకాల టీకాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) పరీక్షలను నిరంతరం నిర్వహించి, బాధితులకు మందులు, పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అవసరమైన మందులు, వైద్య సామగ్రి అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**ఘన వ్యర్థాల నిర్వహణపై నమూనా ఆవిష్కరణ**

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026పై అవగాహన కల్పించేందుకు నాలుగు రంగుల చెత్త డబ్బాలతో రూపొందించిన నమూనాను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక వ్యర్థాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలను కోరారు. ఇలా చెత్తను శాస్త్రీయంగా వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలు, పట్టణాలు మరింత పరిశుభ్రంగా మారుతాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.ఎం. ఏంజెలా అల్ఫ్రెడ్, డీసీహెచ్ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com